# గడప గడపకూ గులాబీ దళం



లింగాల శివారులోని పంటపొలాల్లో కూలీలకు ఓట్లు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు



కృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

లింగాల/వంగూరు, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గులాబీ శ్రేణులు ఇతర పార్టీలకన్నా ముందుభాగాన ఉన్నాయి. మండలంలో గడపగడపకూ గులాబీ దళం వెళ్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. ఆదివారం మండలంలోని అంబట్‌పల్లి, శాయిన్‌పేట, అప్పాయిపల్లి, ధారారం, లింగాల తదితర గ్రామాల్లో గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుంది. అదేవిధంగా నాయకులు పంటపొలాలోకి వెళ్లి కూలీల నుంచి మద్దతు అడుగుతున్నారు.

### బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

వంగూరు, నవంబర్ 5: మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త బోగరాజు నరేశ్ ఆదివారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కరుడుగట్టిన కార్యకర్తలు ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి, బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ద్వారనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యాదవసంఘం అధ్యక్షుడు లాలుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ హమీద్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, నరేందర్‌రావు, నాయకులు శ్రీపతిరావు, వెంకటేశ్వర్‌రావు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా ఇంటింటి ప్రచారం

అమ్రాబాద్, నవంబర్ 5: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గెలిపించాలని తెలిపారు. మన ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుస్తూ ప్రజల అందరికీ అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్లా, కిట్టు, తిరుపతయ్య, సయ్యద్, నిరంజన్, పాష, షకీల్, అలీ పాల్గొన్నారు.




అమ్రాబాద్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## గువ్వలను గెలిపించుకుందాం



ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల, నవంబర్5: తొమ్మిదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో ముచ్చటగా మూడోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్యయాదవ్,చిన్నజంగయ్య,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మను సందర్శించుకున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 5: మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవతను జిల్లా నలుమూలల నుండి భక్తులు సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. రైతులు తమ పొలాలలో పంటలు వేసుకోవడంతో మైసమ్మ దేవతను సందర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు సరిపడా తాగునీటి వసతి ఇతర సదుపాయాలు కల్పించారు. దీనితో మైసమ్మ ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆదివారం మైసమ్మ దేవతకు లక్ష 96 వేల 386 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ అధికారి రంగారావు తెలిపారు.

## మహాసభ కరపత్రాలు విడుదల

పెంట్లవెల్లి,నవంబర్05 ః ఈ నెల11న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ కర పత్రాలను ఆదివారం పెంట్లవెల్లి మండల ఎమార్పీస్ అధ్యక్షుడు బత్తిని కురుమయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆసంఘం నాయకులు విడుదల చేశారు.



ఆత్మీయ సమ్మేళనంలో కమాల్‌పూర్‌తండా ఓటర్లు

## ఆత్మీయ సమ్మేళానికి తరలిన నాయకులు

చారకొండ/వంగూరు, నవంబర్ 5: హైదరాబాద్‌లో నియోజకవర్గ ఆత్మీయ సమేళానికి చారకొండ మండల ఓటర్లు భారీగా తరలివెళ్లారు. విప్ గువ్వల బాలరాజుకు హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎంపీపీ గుండె నిర్మలావిజేందర్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు గజ్జెయాదయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచులు యాతంశారధశ్రీను, అలివేలుశ్రీను, ప్రశాంత్‌నాయక్, రాజునాయక్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన అచ్చంపేట నియోజకవర్గ వలస ఓటర్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళానికి ఆదివారం వంగూరు మండలానికి చెందిన 2,400 మంది ఓటర్లు హాజరయ్యారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు శ్రీపతిరావు, వెంకటేశ్వర్‌రావు, ఆనందర్‌రెడ్డి పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళానికి హాజరైన తిప్పారెడ్డిపల్లి ఓటర్లు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గువ్వల బాలరాజు

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

లింగాల, నవంబర్ 5: మండలంలోని అప్పాయిపల్లి, జీలుగుపల్లి తండా, డీసీ తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువకులు ఆదివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు గులాబీ కండువ కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## గువ్వల గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో గోదల్ బీఆర్ఎస్ నాయకులు, పీజేఆర్

బల్మూరు, నవంబర్ 5: బీఆర్ఎస్ పార్టీ నాయకులు అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ఆదివారం హైదరాబాద్‌లో అచ్చంపేట ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. సమావేశంలో మండలంలోని గోదల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీజేఆర్ గ్రూపు అధినేత పండుగ జగదీశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ అంకులయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వలన ఓటర్లతో హల్‌చల్ చేశారు. అక్కడికి వచ్చిన కార్యకర్తలతో గువ్వల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని గ్రామల నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వలస ఓటర్లను సమావేశానికి ఎక్కువ సంఖ్యలో తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు నాగయ్య, శివశంకర్, ప్రేమ్‌రావు, రాజేందర్‌గౌడ్, శ్రావన్‌రావు, సూల్తాన్, చందు, శ్రీను, కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయక్ ఉన్నారు.

## గువ్వల గెలుపే లక్ష్యంగా ప్రచారం



బల్మూరులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

బల్మూరు, నవంబర్ 5: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని రామాజీపల్లి, మహదేవపూర్, బల్మూరు తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి పథకాలను, సంక్షేమ ఫలాలు వివరించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి శూన్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎ సర్పంచులు శివశంకర్,నాయకులు నాగయ్య, కృష్ణయ్య, నాయకులు తిరుపతయ్య, రాములు, సురేస్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

అచ్చంపేట రూరల్, నవంబర్ 5: ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరి లకులు బేరారం చౌదరి అన్నారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతు రాజకీయ పార్టిలు నిర్వహించే అన్ని సభలు, సమావేశాలను ప్ల యింగ్ స్కాడ్ ,ఎంసీఎంసీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు,మద్యం, వస్తూ రూపేణ ఇస్తూ ఓటర్లను ప్రబావితం చేస్తుంటారని ఫ్లయింగ్ స్లాడ్ టీం సభ్యులు పరిశీంచాలనాన్నారు.అభ్యర్థుల ప్రచార ఖర్చులు పక్కగా అభ్యర్థి ఖాతాలో జమా చేయించాలన్నారు. 20నుంచి 30 గుంపులు గుంపులుగా తిరిగినా ప్రచారం నిర్వహించినా వెంటనే విడియో తీసి ప్రచారానికి సంబందించిన రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి,ఆర్డీ వో గోపిరామ్ పాల్గొన్నారు.